


APTEL/2015/65279

V NEWS TELUGU DAILY NEWS PAPER

V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L.22/VNEWS/2016-18




సంపుటి : 2 సంచిక 246 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మంలలో ప్రచురితం 28-5-2017 ఆదివారం పేజీలు :4 వెల : రూ.3/-

# నా చివరి బొట్టు రక్తం ఉన్నంత వరకు తెలుగు ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతా





విశాఖపట్నం: తన చివరి రక్తం బొట్టు ఉన్నంత వరకు తెలుగు ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతానని తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. విశాపట్నంలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరుగుతున్న మహానాడులో ఆయన ప్రసంగించారు. టీడీపీ 36వ ఏడాదిలోకి అడుగుపెట్టిన యువ పార్టీ అని.. ఏదైనా చేయగల సత్తా పార్టీకి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. మహానాడులో పార్టీ కార్యకర్తలు ఇంత ఉత్సాహంగా ఉండడాన్ని ఎప్పుడు చూడలేదని అన్నారు. తెలుగు జాతి జరుపుకునే ఏకైక పండుగ మహానాడు . తెలుగు వారి జీవితాల్లో వెలుగుతెచ్చిన పార్టీ తెదేపా అని అన్నారు. హుద్‌హుద్ ముప్పు ఉంచి బయటపడాని నగర వాసులు చేసిన కృషి ఫలితంగానే నేడు దేశంలోని సుందర నగరాల్లో విశాఖ మోడోదిగా నేటీ హైదరాబాద్‌కు వస్తున్న ఆదాయం నాడు టీడీపీ వేసిన పునాది కారణంగానే లభిస్తోందని చంద్రబాగు గుర్తు చేశారు. జీవితంలో మనం చేసిన పనులే చిరస్థాయిగా నిలిచిపోతాయని చెప్పారు.

విశాఖ సుందరనగమరని, 2015లో హుద్‌హుద్‌ను తట్టుకుని నిలబడింని అన్నారు. దేశంలో 3వ సుందరనగరంగా విశాఖ ఉందని తెలిపారు. మహానాడు వేదిక బాగుందని, ఓ పక్క హైటెసిటీ, మరో పక్క పోలవరం నమూనాలు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. హైటెక్ సిటీ తెలుగువారి జీవితాల్లో వెలుగు నింపిందని, పోలవరం ప్రాజెక్టు ఏపీ ప్రజల జీవనాడి అని అన్నారు. ఏపీ ప్రజలు గర్వపడే విధంగా నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ప్రజల సేవే పరమావధిగా నిరంతరం పని చేస్తున్న పార్టీ తెలుగుదేశమని చంద్రబాబు అన్నారు. తెలుగువారు ఎక్కడున్నా



నిలిచిందని చంద్రబాబు అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పునర్ అంకింతం కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలుగువారు గర్వపడేలా పోలవరం ప్రాజెక్టు నిర్మించుకుందామన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు విద్యుకు ప్రాధాన్యమిచ్చిందని అన్నారు. ఫలితంగా నేడు తెలుగు రాష్ట్రాలు దేశంలో విద్యాపరంగా ముందంజలో ఉన్నాయన్నారు. రాయలసీమ, తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులకు టీడీపీ ప్రాధాన్యమిచ్చిందని అన్నారు. టీడీపీ వారికి అండగా నిలుస్తూ వారి కోసం పోరాటం చేస్తుందని అన్నారు. ప్రజలే ముందు అని ఆ తర్వాతే కార్యకర్తలు, నాయకులని అన్నారు. హైదరాబాద్‌లో టీడీపీ మహానాడులో పాల్గొన్నానని, రెండు రాష్ట్రాలుగా ఉనప్పటి కంటే ఎక్కువ స్పందన కనిపించిందని చంద్రబాబు అన్నారు. ఇందుకు తెలంగాణ కమిటీకి అభినందనలు చెబుతున్నట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేస్తే మనం నిరంతరం గుర్తుండిపోతామని అన్నారు. తెలుగువారి కోసం

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

నిరంతరం శ్రమించిన వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు చంద్రబాబు చెప్పారు. మహానాడులో తీర్మానం కూడా చేస్తున్నామని చెప్పారు. తెలుగు ప్రజల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మీద పోరాటం చేసి విజయం సాధించారని, అంతేకాక, ఒక ప్రాంతీయ పార్టీని పార్లమెంట్‌లో ప్రతిపక్షంలో కూర్చోబెట్టిన ఘనత ఎన్టీఆర్‌దేనని అన్నారు. ఉన్నత విద్యలో తెలంగాణ, ఏపీలు ముందున్నాయని చంద్రబాబు అన్నారు. హైదరాబాద్ ఐటీ అభివృద్ధి కోసం విదేశాలు తిరగానని, సైబరాబాద్ ఏర్పాటు కృషి చేశానని చెప్పారు. హైదరాబాద్ ఆదాయానికి తాము వేసిన పునాదే కారణమని చంద్రబాబు చెప్పారు. మీకోసం పాదయాత్ర చేపట్టిన 2808 కిలోమీటర్ల పాదయాత్రను 200 రోజులు పట్టినట్లు చంద్రబాబు తెలిపారు. ఆ కాళ్ల నొప్పులు ఇప్పటికి పోలేదని అన్నారు. విభజన సమయంలోనూ తాను రెండు రాష్ట్రాల ప్రయోజనాల కోసం పోరాడానని తెలిపారు. ప్రత్యేక హోదాకు సమానమైన నిధులు ఇస్తామంటేనే తాను ప్రత్యేక ప్యాకేజీకి అంగీకరించినట్లు తెలిపారు. కొందరు విమర్శలు చేయడం తగదని అన్నారు. తెలంగాణ, ఏపీల్లో తన మీద ఉన్న ప్రజల అభిమానం ఏ మాత్రం తగ్గలేదన్నారు. రాష్ట్ర



ప్రయోజనాల కోసం కేంద్రంతో సఖ్యతగా ఉంటున్నామని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ఏపీతోపాటు తెలంగాణ కూడా ముందుండడం మంచి పరిణామమని చంద్రబాబు అన్నారు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు చంద్రబాబు తెలిపారు.




**పవిత్ర విద్యాసంస్థలు**
రామానాయుడుపేట - మచిలీపట్నం

**పవిత్ర కోపరేటివ్ జూనియర్ కాలేజి**
(ఏపి ఇంటర్మీడియట్ బోర్డువారిచే గుర్తింపు పొందినది)
అందిస్తున్న కోర్సులు :
ఎం.పి.సి, ఎం.ఇ.సి, సి.ఇ.సి (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం)

**పవిత్ర డిగ్రీ కాలేజి**
(కృష్ణా విశ్వవిద్యాలయంచే గుర్తింపు పొందింది)
కోర్సులు: ఎం.పి.సి, ఎం.పి.సిఎస్, ఎం.ఇ.సిఎస్, ఎం.ఎస్.సి, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, బికాం(కంప్యూటర్స్, టాక్సేషన్)
వివరాలకై, అడ్మిషన్లకై సంప్రదించండి:
ఫోన్: 9848853068-9848853047

**పవిత్ర ఒకేషనల్ కాలేజి**
(బి.ఐ.ఇ. వారిచే గుర్తింపు పొందినది)
అందిస్తున్న కోర్సులు :
1. ఎం.పి.హెచ్.డబ్ల్యు (విద్యార్థినులకు మాత్రమే)
2. ఎం.ఎల్.టి .3. టాక్సేషన్

**పవిత్ర పి.జి. కాలేజి**
( కృష్ణా యూనివర్సిటీచే గుర్తింపు పొందినది)
అందిస్తున్న కోర్సులు :
ఎం.ఎస్సి (ఆర్గానిక్ కెమిస్ట్రీ)

సంప్రదించండి:ప్రిన్సిపాల్,9848493304

## జూనియర్ ఎన్టీఆర్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చక్రం?

### మహానాడుకు జూనియర్ ఎన్టీఆర్ వస్తారా?



అమరావతి, ఎ: ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మళ్లీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ కోసం చక్రం తిప్పుతున్నారా? అంటే అవుననే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ మహానాడుకు జూనియర్ వస్తారా అనే చర్చ సాగుతోంది. టీడీపీ వారసత్వంపై హరికృష్ణ, టీడీపీల మధ్య కొన్నేళ్లక్రితం మాటల యుద్ధం నిడిచింది. అంతేఆకాదు, సందర్భం వచ్చినప్పుడల్లా చంద్రబాబుపై ఆయన పరోక్ష వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారు. ఇటీవల మాత్రం కొంచం మౌనం దాల్చారు. చంద్రబాబుకు పవన్ కల్యాణ్ దూరమయ్యారు. బీజేపీ దూరం జరిగేందుకు ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు మరోసారి జూనియర్ పైన కన్నేసినట్లుగా కనిపిస్తోందనే వాదనలు వినిపించాయి. అతను 2009లో టీడీపీ తరఫున ప్రచారం చేశారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవి రేసులో పలువురు ఉన్నారు. ఈ పదవికి ఓ అధికారిని దాదాపు ఖరారు చేశారనే వాదనలు ఉన్నాయి. అయితే అనూహ్యంగా హరికృష్ణ పేరు తెరపైకి వచ్చినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. గతంలో మళ్లీ రాజ్యసభ పదవికి హరికృష్ణ ప్రయత్నించారు. కానీ అది జరగలేదు. (మిగతా 2వ పేజీలో)

**నవజీవన్ పబ్లిక్ స్కూల్**
(Recognised by the Govt.of A.p)
L.K.G, U.K.G & 1ST TO X th Classes
ఆర్.పి సెంటర్, మచిలీపట్నం. ఫోన్ : 08672-250875

స్కూల్ పునఃప్రారంభం 9-06-2017

మా ప్రత్యేకతలు :
- # L.K.G నుండి కంప్యూటర్‌పై అవగాహన క్లాస్
- # IIIrd క్లాస్ నుండి కంప్యూటర్ క్లాసెస్.
- # L.K.G నుండి క్లాసెస్ నిర్వహించుట.
- # VI నుండి X వరకు స్టడీ అవర్ క్లాసెస్ నిర్వహించుట
- # చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుతున్నటు వంటి ఏకైక విద్యా సంస్థ మా మీ నవజీవన్

2016-17 టెన్త్ పరీక్షా ఫలితాల్లో నవజీవన్ ప్రభంజనం!!
ఎస్.మాధవి -10/10
టి.శశిధర్ - 10/10
ఎండి.సోహెల్ - 10/10
9.8 ముగ్గురు, 9.7 నలుగురు, 9.5 ముగ్గురు, 9.3 ముగ్గురు , 9.2 ఇద్దరు, 9.0పైన 18 మంది

2017-2018 అడ్మిషన్లు జరుగుచున్నవి

Head Mistress
K.V.N.SUJATHA,
B.Sc,M.A,Ed.,

Principal & Correspondent
K.Srinivasa Rao,
M.A,D.C.S.,








# 29వ వార్డులో శానిటేషన్ పనులను పర్యవేక్షించిన చైర్మన్

( మచిలీపట్నం) : మచిలీపట్నం పురపాలక సంఘం పరిధిలోని 29 వ వార్డులో శానిటేషన్ పనులను మునిసిపల్ చైర్పర్సన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణములోని వీధులన్నీ చెత్తా చేదారములు లేకుండా పరిశుభ్రంగా వుండాలని, డ్రెయిన్ లలో క్యారీ బాగ్స్, కొబ్బరి బొండాలు మరియు చెత్త వేస్తున్నవారిపై కటిన చర్యలు తీసుకోవాలని, డ్రెయిన్ లలో మురుగు నీరు రోడ్ల మీదకు రాకుండా ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని, డ్రెయిన్లలో బ్లీచింగ్ పౌడర్ ఎక్కువగా చల్లాలని, సంబంధిత శానిటరీ సిబ్బందిని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో 29 వ వార్డు టి. డి. పి. నాయకులుఅబ్దుల్ అజీం , మొహమ్మద్ జాని , సత్యనారాయణ , అబ్బాస్ , ఖాజా బాషు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణములో పలు మసీద్ లను సందర్శించిన చైర్మన్

( మచిలీపట్నం) : మచిలీపట్నం పురపాలక సంఘం పరిధిలోని 29 వ వార్డులో మునిసిపల్ చైర్పర్సన్ వెంకట బాబా ప్రసాద్ పలు మసీద్ లను సందర్శించి అక్కడ జరుగు శానిటేషన్ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయనమాట్లాడుతూ రంజాన్ నెల ప్రారంభం సందర్బంగా పట్టణములో అన్ని మసీద్ ల ప్రాంతములలో వీధి దీపములు వెలిగించే విధముగాను, చెత్త కుండీల వద్ద చెత్త నిల్వ లేకుండా చూడవలసినదిగాను, డ్రెయిన్ ల వద్ద బ్లీచింగ్ జల్లించుట, ఏవిధమైన శానిటేషన్ సమస్యలు లేకుండా చూడాలని సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ల ను, శానిటరీ మేస్త్రీ లను సదరు పనులు చేయించవలసినదిగా ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 29 వ వార్డు టి. డి. పి. నాయకులు అబ్దుల్ అజీం , మొహమ్మద్ జాని , సత్యనారాయణ , అబ్బాస్ , ఖాజా , బాషు తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ హౌస్ , సమ్మర్ పంపులను పరిశీలించిన చైర్మన్

( మచిలీపట్నం) : మచిలీపట్నం పురపాలక సంఘం పరిధిలోని వాటర్ హౌస్ మరియు సమ్మర్ పంపులను మునిసిపల్ చైర్పర్సన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ పరిశీలించారు. వాటర్ హౌస్లో రిపేర్ చేయబడిన మోటార్లు మరియు నీటి నిల్వల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టణములోని ప్రజలందరికీ త్రాగు నీటికి ఏ విధమైన ఇబ్బందులు కలిగకుండా చూడాలని, పరిశుభ్రమైన నీటిని అందించాలని సంబంధిత వాటర్ హౌస్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేసినారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వాటర్ హౌస్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఎన్టీఆర్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చక్రం?

(1వ పేజీ తరువాయి) ఇప్పుడు టీటీడీ చైర్మన్ పదవి ద్వారా హరికృష్ణను మచ్చిక చేసుకుని, తద్వారా జూనియర్ ఎన్టీఆర్ను తమ వైపు మళ్లించుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదనే వాదనలు చక్కెర్లు కొడుతున్నాయి. ఎన్టీఆర్ను మళ్లీ తమ వైపు తీసుకు వచ్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రయత్నాలు చేస్తున్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో జూనియర్ ఎన్టీఆర్ను కూడా రంగంలోకి దింపాలనే యోచనలో టీడీపీ ఉందని అంటున్నారు. ఇందులో భాగంగా జూనియర్ను విశాఖలో జరుగుతున్న మహానాడుకు ఆహ్వానించాలని ప్రచారం సాగుతోంది. అది మచ్చిక చేసుకునేందుకు అంటున్నారు. హరికృష్ణ టీడీపీ పొలిట్బ్యూరో సభ్యుడు. ఆయన మహానాడుకు హాజరయ్యే కావొచ్చు. జూనియర్ ఎన్టీఆర్ పార్టీకి మద్దతు ఇచ్చినా, ఇవ్వకపోయినా మహానాడుకు హాజరైతే చాలు అని టీడీపీ వర్గాలు కూడా కోరుకుంటున్నాయి. పార్టీ పండుగకు హాజరైతే ఆయన మద్దతు ఉన్నఉట్లగానే ప్రజల్లోకి వెళ్తుంది. ప్రచారం విసయాన్ని పక్కన పెట్టవచ్చు. మరి హరికృష్ణ కొడుకును తీసుకు వస్తారా, అసలు జూనియర్ వస్తారా అనేది ప్రశ్నార్థకమే. జూనియర్ వచ్చే అవకాశాలు మాత్రం లేవని అంటున్నారు. 2012లో టీడీపీ అధ్యక్ష రేసు అంశంపై నారా లోకేష్, జూనియర్ ఎన్టీఆర్ మధ్య పోరు నడిచిన విషయం తెలిసిందే. అయితే జూనియర్ స్వయంగా రంగంలోకి దిగలేదు. చంద్రబాబు–లోకేష్లు టీడీపీలో పట్టు సాధించారు. దీనిని హరికృష్ణ జీర్ణించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. అలాంటప్పుడు మళ్లీ తన తనయుడిని టీడీపీకి దగ్గర చేస్తారనుకోవడం అత్యాశే అవుతుందని అంటున్నారు. పైగా జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాలకు దూరంగా ఉండాలని నర్ణియించుకున్నారు. తాత స్థాపించిన పార్టీని సమర్థిస్తానని గతంలో చెప్పారు. కానీ అందులోను అసంతృప్తి కనిపించింది. కాబట్టి ఆయన చంద్రబాబుకు దగ్గరయ్యే అవకాశాలు ఉండవంటున్నారు.

# 10.52 కోట్ల వ్యయంతో జిహెచ్ఎంసి రంజాన్ పర్వదిన ఏర్పాట్లు

హైదరాబాద్,: నెల రోజుల పాటు కొనసాగుతున్న రంజాన్ మాసం సందర్భంగా జిహెచ్ఎంసి విస్తృత ఏర్పాట్లను చేపట్టింది. పదికోట్ల 52 లక్షల రూపాయల వ్యయంతో పలు సదుపాయాలను కల్పిస్తున్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్ జనార్ధన్రెడ్డి పేర్కొన్నారు. 8 కోట్ల 6 లక్షల రూపాయల వ్యయంతో 356 సివిల్ పనులకు అనుమతులు ఇచ్చామని, వీటిలో రోడ్ల మరమ్మతులు, అప్రోచ్ రోడ్ వేయడం, ఫుట్పాత్లకు మరమ్మతులు తదితర పనులు ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా నగరంలోని 671 మజీద్లను సిరీస్ లైటల్తో అలంకరించడానికి కోటి 45 లక్షల రూపాయలను విడుదల చేశామని తెలిపారు. దీనిలో భాగంగా 9,494 హాలోజన్ లైట్లు, 2,956 సిరీస్ లైట్లు, 400 వాట్ల సామర్థ్యం కలిగిన 2,559 మెటల్ లైట్స్, 621 పార్క్యాన్ లైట్ల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చామని పేర్కొన్నారు. మజీద్లకు దారితీసే రోడ్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడంతో పాటు ఆయా మార్గాల్లో ఉన్న భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించడం, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు, ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా ప్రయాణించడానికి అనువుగా రోడ్ల మరమ్మతులు చేపడుతున్నట్టు కమిషనర్ తెలిపారు. మజీద్లు, ఈద్గాలు ఉన్న ప్రాంతాల్లో అదనపు లైటింగ్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రంజాన్ పండుగ రోజు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు అదనపు బృందాలను నియమిస్తున్నామని, రహదారులను పరిశుభ్రంగా ఉంచడానికి ఆధునిక స్వీపింగ్ మిషనల్ను కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. మక్కా మసీద్, మిరాలం ట్యాంక్ ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి వేలాది మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బంది సివిల్ పనులను చేపడుతున్నట్లు కమిషనర్ వివరించారు. కాగా సౌత్జోన్కు కోటి 2 లక్షల రూపాయలు, సెంట్రల్ జోన్కు 18 లక్షల 41 వేలు, వెస్ట్ జోన్కు 4 లక్షల 17 వేలు కేటాయించినట్టు కమిషనర్ పేర్కొన్నారు.



# శ్రీమణిదీపేశ్వరి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

(విన్యూస్, మచిలీపట్నం) : స్థానిక బైపాస్ రోడ్ కేంద్రీయ విద్యాలయం వద్ద వేంచేసియున్న శ్రీమణిదీపేశ్వరి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం అమ్మవారిని శాస్త్రోక్తంగా అలంకరించి అష్టోత్తరశత నిమావళి నిర్వహించారు. ఆనంతరం సువాసినీలచే కుంకుమ పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బందరు పరిసత ప్రాంతలలో ఇదొక్కటే మణిదీశ్వరి ఆలయం కావడంతో అధిక సంఖ్యలో భక్తు కిక్కిరిసిపోయారు. వీరంకి వెంకట సుబ్బారావు, టి.డి.వి సుదర్శనరావు పర్యవేక్షణలో ద్వితీయ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి సత్యనారాయణ, రేతు వరహాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విపక్షాల ఉచ్చులో నిరుద్యోగులు పడొద్దు : మంత్రి తలసాని

హైదరాబాద్,: విపక్షాల ఉచ్చులో నిరుద్యుగులు పడవద్దని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ హెచ్చరించారు. శనివారం ఆయన హైదరాబాద్లో మొబైల్ వెటర్నరీ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలో మరో వంద మొబైల్ వెటర్నరీ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. పశువైద్యం అత్యవసర సేవలకు గాను 1962 టోల్ఫ్రీ నంబర్ను కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెటర్నరీ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను దశల వారీగా భర్తీ చేయాలని ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశించారని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. వెటర్నరీ శాఖలో ఎక్కు ఖాళీలు ఉన్నాయని అన్నారు. విపక్షాలు రెచ్చగొట్టినంత మాత్రాన నిరుద్యోగ యువత ఇష్టమొచ్చిన రీతిలో నిరసనలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఉద్యోగాల భర్తీకి ఒక పద్ధతి అంటు ఉన్నదని, దాని ప్రకారమే ఖాళీలను భర్తీ చేస్తామని తలసాని తెలిపారు. విపక్షాలు తమ ఉనికి కాపాడుకునేందుకు ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నాయని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలని కోరుకునే వారు విపక్షాల ఉచ్చులో పడవద్దని తలసాని సూచించారు.

# ఎన్టీఆర్ ఆదర్శప్రాయుడు



కాకినాడ

నటరత్న నందమూరి తారక రామారావు భావి తరాలకు ఆదర్శప్రాయుడని ఎన్టీఆర్ అభిమాని పుచ్చకాయల చంద్రమౌళి అన్నారు. మహానటుడిగా పౌరాణికం, జానపదం, చారిత్రాత్మకం, సాంఘికం వంటి 300 పైగా సినిమాలలో విభిన్న పాత్రలు పోషించడం ద్వారా ప్రజలకు ఆరాధ్య దైవంగా నిలిచాడన్నారు. అనంతరం రాజకీయ ప్రవేశం రంగ ప్రవేశం చేసి అనతి కాలంలోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించి అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ సేవా స్ఫూర్తితో ఎన్టీఆర్ 94వ జయంతి సందర్భంగా కొంతమంది పేద విద్యార్థులకు తనవంతు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ప్రైవేటు కాలేజీలో చదివించడం జరుగుతుందని చంద్రమౌళి తెలిపారు. చంద్రమౌళి స్వగృహం అంతా ఎన్టీఆర్ చిత్ర పటాలు, సినిమా పేర్లతో గదులు, సినిమా సిడీలు, నిలువెత్తు ఎన్టీఆర్ విగ్రహంతో కూడిన' నటరత్న కళామందిరం' ఏర్పాటు చేసారు. చంద్రమౌళి చేస్తున్న సేవా కార్యక్రమాలను, సిడీల కలెక్షన్లను చూసి ఎన్టీఆర్ తనయుడు, సినీ హీరో, ఎంఎల్ఏ నందరమూరి బాలకృష్ణ ప్రత్యేకంగా చంద్రమౌళిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కళామందిరంను ప్రముఖ సినీ కళాకారులు తనికెళ్ళ భరణి,గౌతమ్రాజు, ఘంటసాల రత్నకుమార్, రాజ్కుమార్, వుడయార్, ఎన్టీఆర్ మనుమడు నందమూరి చైతన్య కృష్ణ సందర్శించి చంద్రమౌళిని అభినందించారు. ఎన్టీఆర్పై ఉన్న అమితాభిమానంతో చేస్తున్న కార్యక్రమాలు చంద్రమౌళికి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డు తదితర అవార్డులు తెచ్చిపెట్టాయి.




# ఉజ్వాల దీపం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

## నగర బిజేపీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రవికిరణ్

కాకినాడ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేద మహిళల కోసం ప్రవేశ పెట్టిన ఉజ్వల దీపం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రవికిరణ్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 2016లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ప్రతీ గ్యాస్ కనెక్షన్కు కేంద్రం రూ.1600లు రాయితీ చెల్లిస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు రెండు కోట్ల మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం ద్వారా పొగ నుంచి విముక్తి కలిగించారన్నారు. 2018 చివరి నాటికి 5 కోట్ల కనెక్షన్లు మంజూరు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. నగరంలో కూడా ప్రతీ పేద మహిళకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ కోసం సమీప భాజపా కార్యకర్తను గానీ, గ్యాస్ ఏజెన్సీని గానీ సంప్రదించాలన్నారు. గివ్ ఇట్ అప్ నినాదం ద్వారా కోట్ల మంది వినియోగదారులు తమ గ్యాస్ రాయితీని స్వచ్ఛందంగా వదులుకోవడం వల్ల నేడు పేద మహిళలకు ఉచితంగా గ్యాస్ను అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా మహిళల ఆరోగ్యాలను కాపాడుతున్నామని రవికిరణ్ తెలియజేసారు. ఈ పథకం అమలులో కార్యకర్తలు కృషి చేయాలన్నారు.





# కందూకురి వీరేశిలింగం సేవలు మారువలేనివి

( మచిలీపట్నం) : సంఘ సంస్కర్త కందూకురి వీరేశిలింగం స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని భావితరంగిని సాంస్కృతిక మాసపత్రిక సంపాద కూడా భవిష్య పిలుపునిచ్చారు. స్థానిక బుట్టాయిపేట బ్రహ్మసమాజంలో శనివారం సాయంత్రం కందూకూరి వీరేశిలింగం వర్ధంతి సభ జరిగింది. సభకు సమాజం అధ్యక్షులు కూరాళ్ల రామచంద్రరావు అధ్యక్ష్యత వహించారు. సభలో భవిష్య ముఖ్యఅతిథిగా మాట్లాడూతూ తెలుగుజాతి గర్వించదగ్గ మాహొన్నత వ్యక్తి కందుకూరి అని ఆయన వ్యాఖ్యానించారు. బాల్యవివాహాలు, అంటరానితనం, మూడనమ్మకాలు వంటి దురాచారాలను రూపుమాపటానికి కందుకూరి చేసిన సేవలు మరువలేవన్నారు. ఈ కార్యక్రమంలో పి.సత్యనారాయణ, ఉడత్తు శ్రీనివాసరావు, ప్రసాద్, సయ్యద్ ఫీర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసువర్చలా సమేత ఆంజనేయస్వామి 11వ వార్శిక బ్రహ్మోత్సవాలు

( మచిలీపట్నం) : స్థానిక పరాసుపేటలో వేంచేసియున్న శ్రీసువర్చలా సమేత ఆంజనేయస్వామి దేవస్థానంలో 11వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా హొనమజ్జయంతి ఉత్సవాలలో భాగంగా శనివారం స్వామివారికి కార్యనిర్వహణ అధిక కె.వి.గోపాలరావు పర్యక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు అగ్నిహోత్ర వాసుదేవాచార్యులు, ముత్తేవి వెంకట సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో లక్షతమాలార్చన ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## విజయవాడ : ప్రింటర్స్ క్లబ్ విజయవాడ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



విజయవాడ,శనివారం, ఏలూరు రోడ్డులో ప్రింటర్స్ క్లబ్ విజయవాడ అధ్వర్యంలో ఆఫ్ సెట్ ప్రింటర్లంతా కలిసి సమిష్టిగా మజ్జిగ పంపిణీ చేసారు. ఎండకు తాళలేక ఉన్న ప్రజల దాహార్తి తీర్చారు. ఈ సందరరేగా నిర్మాలా ఆఫ్ సెట్ భాస్కర్, ఎక్స్ ప్రెస్ ప్రింటర్స్ నాగేశ్వరరావు, అనూతేజ ఆఫ్ సెట్ యలమంద రెడ్డి తదితరులు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నాయని గత రెండు రోజులుగా స్వచ్చందంగా తాము ఈ మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. గతంలో కూడా స్వచ్చందంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించమని, మజ్జిగ పంపిణీ చేస్తున్నందుకు తమకు ఎంతో తృప్తి సంతోషంగా ఉందని దీమా వ్యక్తం చేసారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో యల్ జీ ఆఫ్ సెట్ గోపాల్, స్మార్ట్ ఆఫ్ సెట్ రామారావు, క్రిస్టల్ డాట్ అజయ్ లతో పాటు మోహన్, సతీష్, బాబు, ప్రసాద్, అంజి తదితరులు పాల్గొన్నారు.












## టిటిడి ఆధ్వర్యంలో వర్షాల కోసం యాగాలు

తిరుమల,: ఈ నెల 29 నుంచి ఐదు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురువాలని కోరుతూ కారిరిష్టి యాగం, వరుణ యాగం, అమృత వర్షిణి, విరాట్ పర్వం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు టిటిడి అధికారులు శనివారం తెలిపారు. గత కొంతకాలంగా వర్షాలు కురిసేందుకు టిటిడి ఆధ్వర్యంలో ఇలాంటి యాగాలు నిర్వహించడం జరిగిన విషయం తెలిసిందే. తిరుమల కొండపై పాపవినాశానికి వెళ్లే దారిలో గల పార్వేట మండపంలో ఈ యాగాలు నిర్వహించనున్నారు. కంచికామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో జరగనున్నట్లు ఈ కార్యక్రమంలో వారు పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. సువృష్టిని కోరుతూ ఈ యాగాన్ని ఐదు రోజుల పాటు నిర్వహింనున్నట్లు టిటిడి అధికారులు తెలిపారు. కారిరిష్టి యాగంతో పాటు వరాహస్వామి ఆలయానికి ముందు భాగాన కల స్వామి పుష్కరిణిలో వరుణజపం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నాదనీరాజనం వేదికపై వివిధ సంగీత కళాకారులతో అమృతవర్షిణి రాగాన్ని కూడా ఆలపించనున్నట్లు తెలిపారు. ఆస్థాన మండపంలో ప్రముఖ వేదపండితులతో విరాట్పర్వం పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కాళిపాకం స్వామిని దర్శించిన కలెక్టర్

తిరుమల,: తిరుపతి పట్టణానికి సమీపంలో గల కాళిపాకం ఆలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు ఆలయ ఇవో పూర్ణచంద్రరావు తెలిపారు. అనంతరం ఇవో మీడియాతో మాట్లాడుతూ ఆలయ సమీపంలో పలు అభివృద్ధి పనులకు కలెక్టర్ శంకుస్థాపన చేశారని అన్నారు. మొదటగా స్వామిని దర్శించుకున్న అనంతరం మూషికం మండపంలో కలెక్టర్ ప్రద్యుమ్నకు ఆలయ ఇవో పూర్ణచంద్రరావు శాలువాతో సత్కరించారు. అనంతరం కాళిపాకం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గిరీష్ కూడా పాల్గొన్నారు. అనంతరం నిత్యాన్నదాన ప్రసాద సముదాయంలో కలెక్టర్ దంపతులు భక్తులతో కలిసి సహపంతి భోజనం చేశారు.

## నెహ్రూకు ప్రధాని మోదీ నివాళి

న్యూఢిల్లీ: భారత మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 53వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు నివాళి అర్పించారు. ట్విట్టర్ వేదికగా మాజీ ప్రధానిని స్మరించుకుంటూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళి అని మోదీ పోస్టు చేశారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1889 నవంబర్ 14న అలహాబాద్‌లో జన్మించారు. 1919లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో చేరిన ఆయన, మహాత్మా గాంధీతో కలిసి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. సెప్టెంబర్ 1928లో ఆయన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1930–35 మధ్య ఉప్పు సత్యాగ్రహం సహా కాంగ్రెస్ చేపట్టిన పలు ఉద్యమాల్లో పాల్గొని అనేకమార్లు జైలుకు వెళ్లారు. ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్య అనంతరం 1947 ఆగస్టు 15న నెహ్రూ భారత తొలి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1964 మే 27న తుదిశ్వాస విడిచే వరకు ప్రధానిగా కొనసాగిన నెహ్రూ భారత దేశాన్ని సుదీర్ఘకాలంగా పాలించిన ప్రధానిగా మిగిలిపోయారు.

### మూడేళ్లు పూర్తిచేసుకున్న మోది:

భారతీయ జనతా పార్టీకి తిరుగులేని విజయాన్ని అందించి దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్రమోదీ మూడేళ్ల పాలన పూర్తి చేసుకున్నారు. ఈ మూడేళ్లలో మోదీ ప్రభుత్వం తెచ్చిన పథకాలు, సంస్కరణలతో భారత వృద్ధి పథంలో దూసుకెళ్లింది. డిజిటల్ ఇండియా, ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, స్వఛభారత్ యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలతో భారత్‌ను అగ్రదేశాల సరసన నిలిపేందుకు బాటలు పరుస్తున్నారు.

**కొత్త గరిష్టాలను తాకిన సూచీలు:**
భారతీయ స్టాక్‌మార్కెట్‌లు సరికొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. ఈ వారం దేశీయ సూచీలు లాభాల వానలో తడిసి ముద్దయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ తొలిసారి 31,000 పాయింట్ల ఎగువకు చేరగా, జాతీయ స్టాక్ ఎక్ఛేంజ్(ఎన్ఎస్ఈ) 9,600 స్థాయికి వెళ్లింది.

సమరోత్సాహంలో భారత సైన్యం:
పాకిస్థాన్‌కు భారత సైన్యం గట్టిగా బుద్ధి చెప్పింది. అధునాతన ఆయుధాలతో విరుచుకుపడి పొరుగుదేశ సైనిక శిబిరాలను నేలమట్టం చేసింది. ఈనెల 9న ఈ దాడులను చేసినట్లు సైన్యం వెల్లడించింది.

**ఫేస్‌బుక్ సిఇఓకు డాక్టరేట్:**
ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. 'కొత్త ఉద్యోగాలు సృష్టించాలి. జీవిత పరమార్థానికి కొత్త వూపిరులూదాలి. మన తరానికి నిర్వచనంగా నిలిచే పనులను ప్రారంభించడానికి ఇదే అనువైన సమయం. పదండి, గొప్ప లక్ష్యాలను సాధిద్దాం' అంటూ విద్యార్థులను ఉద్దేశించిన ఆయన చేసిన ప్రసంగం ఆద్యంతం ఆకట్టుకుంది.

**ఆదాయాభివృద్ధిలో తెలంగాణ:**
ఆదాయాభివృద్ధిలో తెలంగాణ మరోసారి దేశంలో అగ్రస్థానంలో నిలిచింది.

## భారీగా గంజాయి పట్టివేత్త... ఆరుగురు అరెస్ట్

విజయవాడ,: అక్రమంగా రవాణా అవుతున్న గంజాయిని నగర పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆరుగురిని అరెస్టు చేశారు. రామవరప్పాడు రింగురోడ్డు సమీపంలో శనివారం వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తుండగా ఒక వాహనంలో గంజాయి దొరికింది. దాదాపు 40 బస్తాల గంజాయిని పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. గంజాయి విలువ దాదాపు 10 లక్షల రూపాయలు ఉంటుందని పోలీసు వర్గాలు తెలిపాయి. ఆ వాహనంలో ఉన్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. గంజాయిని ఎక్కడి నుండి ఎక్కడికి ఎవరు తరలిస్తున్నారు అన్న కోణంలో దర్యాప్తు జరుగుతోంది. విజయవాడ సమీపంలో తరచూ గంజాయి పట్టుబడుతుండడంతో స్థానికంగా ఒక ముఠా ఏర్పడిందని పోలీసులు అనుమానిస్తున్నారు. లోతుగా దర్యాప్తు చేయాలని నిర్ణయించుకున్నారు.












Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279